# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

ఆదివారం 27, అక్టోబర్ 2024 పేజీలు - 8


## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించడం ఎంతో ఆనందంగా ఉంది



### ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని స్వామివారిని దర్శించుకోవడం పట్ల పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.

# మూసి ప్రక్షాళన కాంగ్రెస్‌తోనే సాధ్యం

- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మూసి పునరుజ్జీవన ప్రజా చైతన్య యాత్ర
- మూసి ప్రక్షాళనకు సమర శంఖం పూరించిన కాంగ్రెస్
- పిల్లాయిపల్లి చౌరస్తా నుండి మూసి బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ
- ప్రజా చైతన్య యాత్రలో ఎమ్మెల్యే వేముల వీరేశం, మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు.









భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : మూసి ప్రక్షాళన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న మూసీ పునరుజ్జీవానికి మద్దతు తెలుపుతూ ప్రజా అవగాహన చేస్తూ ప్రజా చైతన్య యాత్ర ఉదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామం చౌరస్థా నుండి పాద యాత్రగా బయలుదేరి పిల్లాయిపల్లి- మక్త అనంతారం గ్రామాల మధ్య మూసీ బ్రిడ్జి పై మూసీ పరివాహాక ప్రాంత ప్రజలు, రైతులు, కుల వృత్తుల వారితో చర్చిస్తూ వారి అభిప్రాయాలను స్వీకరిస్తూ మూసీని సందర్శించారు. ప్రజా చైతన్య యాత్రలో నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేషం ,మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవ రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్భంగా బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం మాట్లాడుతూ మూసి ప్రక్షాళనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర శంఖం పూరించారని అన్నారు. మూసి ప్రక్షాళనతో ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుండడంతో బిఆర్ఎస్, బిజెపి పలు విమర్శలు చేస్తుండడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. మూసి కాలుష్యంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా తీవ్రంగా నష్టపోతుందని, మూసి పునర్జీవ పథకంతో ఈ ప్రాంతాన్ని కాలుష్యం నుంచి విముక్తి కలుగుతుందన్నారు. మూసి పథకంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మూసి ప్రాంత బాధితులకు అండగా నిలుస్తామని అన్నారు. 200 కిలోమీటర్ల పైచిలుకు ఉన్న మూసి నదిని ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పూనుకున్నారని తెలిపారు. మూసి పరివారక ప్రాంతంలోని ప్రజలు, రైతులు,

మిగతా 2లో

# పశుగణనను పకడ్బందీగా నిర్వహించాలి

### - కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ఃజిల్లాలో 21వ అఖిల భారత పశుగణనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే అన్నారు.శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా పశువైద్య,పశుసంవర్ధక అధికారి డా॥వి.కృష్ణ మండలాల పశువైద్యధికారులు డా॥ శ్రీకాంత్,డా॥ శివరామకృష్ణ,సంతోష్,డా॥అనిల్ కుమార్‌తో కలసి పశుగణనకు సంబందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాటలాడుతు పశుగణన సర్వే నాలుగు నెలల పాటు ఉంటుందని వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 వరకు కొనసాగుతుందని,శిక్షణ పోందిన 130 మంది ఎస్తూమరేటర్లు జిల్లాలోని మున్సిపాలిటిలు,17 మండలాలలోని 421 గ్రామ పంచాయితాలు, వాటి శివారు గ్రామాలు అన్నింటిలోను,ఇల్లులు తిరిగి ఆవులు, గేదేలు, గొర్రెలు, మేకలు, ఎద్దులు, కుక్కలు, బాతులు, కోళ్ళు, గాడిదలు, గుర్రాలు మొదలైన వాటి సంక్యా వివరాలు సేకరించి, మొబైల్ యాప్ ద్వార అనేక్‌లో పొందుపరుస్తారని చెప్పారు. అందుకు పశుపోషకులు వారి వద్దకు వచ్చిన ఎన్యూమరేటర్లకు సహకరించి, పశువుల వివరాలను తెలపాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమములో అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# సాగర్‌లోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌ల బృందం



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్‌లోని నందికొండ మున్సిపాలిటీ పరిధిలోగల ఇల్ కాలనీలో శనివారం ట్రైనింగ్ ఐఏఎస్, ఐపీఎస్ బృందం సభ్యులు కార్యాలయాలను, పాఠశాలతో పాటు మున్సిపాలిటీ కార్యాలయాన్ని స్థానికంగా ఉన్న మీసేవ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ముందుగా వీరు నాగార్జునసాగర్‌లోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు. వీరికి పాఠశాల ప్రధానాచార్యులు రాజశేఖర్ పాఠశాల పనితీరు నేడు గురుకుల పాఠశాల విద్యార్థుల హాజరు శాతం, విద్యార్థుల చదువు తోపాటు వారికి అందిస్తున్న సౌకర్యాలు, గతంలో ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థులు వారి హెూదా లాంటి విషయాలను ప్రిన్సిపాల్ రాజశేఖర్ ట్రైని ఐఏఎస్, ఐపీఎస్ బృందానికి వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయం కావడంతో విద్యార్థులకు ఎలాంటి భోజనం అందిస్తున్నారు అక్కడ సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని ఈ బృందం సభ్యులు విద్యార్థుల్లో కలిసిపోయి డైనింగ్ టేబుల్ వద్ద విద్యార్థుల ప్రవర్తన, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది విధి నిర్వహణలో ఎలా పనిచేస్తుంది అనే విషయాలను బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం నందికొండ మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల వివరాలను కార్యాలయ సిబ్బంది, నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ దండు శ్రీనును అడిగే తెలుసుకున్నారు. అనంతరం మీ సేవా సెంటర్‌ను సందర్శించి అక్కడ స్థానిక ప్రజలకు మీసేవ సెంటర్ నుండి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ దండు శ్రీను, పెద్దవూర మండల ఎంఈఓ తరి రాములు, పెద్దవూర రెవెన్యూ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, మరో ఆర్ఐ బైరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, స్థానిక మున్సిపాలిటీ సిబ్బంది బాలాజీ, మహేష్ తదితరులు ఈ బృందంతోపాటు ఉన్నారు.



# బ్రిడ్జిపై ప్రమాదకరంగా ఉన్న కరెంటు తీగలను వెంటనే తొలగించాలి



మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గణప వరం గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిపై ఉన్న కరెంటు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. శనివారం ప్రమాదకరంగా ఉన్న తీగలను పరిశీలించి మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయి ఎత్తుగా ఉండడంతో దానిపై ఉన్న 11 కెవి, ఎల్‌టి.లైన్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. దీనివల్ల ప్రయాణికులు, వరి కోత మిషన్, ట్రాక్టర్ యజమానులు ఎక్కడ వైరు తగులుతాయో అని భయాందోళనకు గురి అయ్యి ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారన్నారు. ఇదే విషయమై విద్యుత్ అధికారులకు విన్నవించిన నేటి వరకు పట్టించుకోలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్‌లో పనిచేస్తున్న పాత వారికే ఉద్యోగాలు ఇవ్వాలి



మునగాల, మేజర్‌న్యూస్ : సాగర్ ఎడమ కాలపై ఉన్న లిఫ్టులలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న ఆపరేటర్లకే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త ఉద్యోగాలు ఇవ్వాలని బిజెపి నాయకులు కేతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి శనివారం ఒ ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న లిఫ్ట్ కార్మికులను గాలికి వదిలి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టడం బాధాకర విషయం అన్నారు. దీర్ఘకాలంగా పనిచేసి ఎంతో అనుభవం ఉన్న ఆపరేటర్ల కుటుంబాలు ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచించి లిఫ్ట్ ఇరిగేషన్ ఆపరేటర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించడం ఎంతో ఆనందంగా ఉంది

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవాలని ఎప్పటి నుంచి అనుకుంటున్నామని ఇప్పుడు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నామని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో ఇరు రాష్ట్రాలు ఎంతో సుభిక్షంగా ఉండాలని దినదిన అభివృద్ధి చెందుతూ రెండు తెలుగు రాష్ట్రాలు దేశంలోనే ప్రముఖ రాష్ట్రాలుగా అగ్రగామిగా ఉండాలని కోరుకున్నామని అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు గావించి అనంతరం ఆయనకు అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ ఈవో స్వామి వారి చిత్రపటాన్ని, స్వామివారి ప్రసాదం అందజేశారు.

# మూసి ప్రక్షాళన కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

అనేక కులవృత్తుల వారు మూసి ప్రక్షాళనతో కష్టాలు తొలగనున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని వారన్నారు. గత ప్రభుత్వంలో నాలుగు గోడల మధ్య చర్చలు సాగించారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా చర్చిస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్నారని వారు అన్నారు. ఎట్టకేలకు మూసి ప్రక్షాళన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ,డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య ,అని రెడ్డి జగన్ రెడ్డి, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి,జితేందర్ రెడ్డి, పకీరు మల్లారెడ్డి , ఫకీరు నర్సిరెడ్డి, చెన్నబత్తిని బుద్ద యాదగిరి,రాజారాం, భూషణం, శంకర్, సురపల్లి రమేష్, గునిగంటి వెంకటేష్ ,కుక్క కుమార్, కీర్తి సంజీవ, రావుల జంగయ్య ,రావుల అనిల్, జయ సూర్య, బాల శంకర్, మండల నాయకులు, పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాట్ ఫలితాలలో

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నలగొండ పట్టణాల్లోని శివాజీ నగర్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌కు మ్యాట్, ప్యాట్, చాట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో మొత్తం 38 మంది ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు రెండవ స్థానానికి ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శేఖర్ వర్మ, సి బ్యాచ్ ఇన్చార్జి సాయి రెడ్డి డీజీఎం సుధాకర్, కోఆర్డినేటర్ ఎం.నాగేశ్వరరావు, పాఠశాల చైర్మన్ మల్లెపాటి శ్రీధర్, శ్రీవిద్య పాల్గొన్నారు.

# భువనగిరి మండల సిపిఎం కార్యదర్శిగా పల్లెర్ల అంజయ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండల పరిధిలోని వడపర్తి గ్రామములో నిర్వహించిన సిపిఎం మండల 8వ మహాసభలో చిమలకొండూరు గ్రామానికి చెందిన పల్లెర్ల అంజయ్యను భువనగిరి మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పల్లెర్ల అంజయ్య మాటలాడుతు ఈ మహాసభలో తనను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెల్పారు. గత మూడు సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి మండల వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా ఉద్యమాల గురించి చర్చించుకోవడం జరిగినదని తెల్పారు. మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కారం కోసం రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని తెల్పారు.బస్వాపురం ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేసి అన్ని గ్రామాలకు సాగు,త్రాగు నీరు అందించాలని కోరారు.ప్రాజెక్ట్‌లో ముంపునకు గురైన రైతులకు, తిమ్మాపురం గ్రామవాసులకు ఇండ్లకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఇంటి స్థలంలేని పేదలందరికి 150 గజాల స్థలం ఇవ్వాలని,మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ఉన్న లింక్ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని కోరారు.ప్రతి గ్రామానికి ఆర్‌టిసి బస్ సౌకర్యం కల్పించాలని,అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని,పెన్షన్లు ఇవ్వాలని,వడపర్తి కత్వాని వెడల్పు చేసి భువనగిరి పెద్ద చెరువుకు నీటిని అందించాలని కోరారు.మూసి నీరుకు బదులుగా గోదావరి జలాలను అందించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,భూ పంపిని నిషేదంను ఎత్తి వేసి నీరు పేదలకు భూ పంపిణి కార్యక్రమమును చెపట్టాలని కోరారు.ఇట్టి తీర్మానాలను మహాసభలో ఎకగ్రీవంగా ఆమోదించినామని, రానున్న కాలంలో ఈ తీర్మానాలను అమలు చేయులకు ప్రజలతో కలసి, ప్రజలను సమీకరించి ఉద్యమాలను కొనసాగిస్తామని తెల్పారు. అనంతరం 14 మందితో నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగినది. మండల కార్యవర్గ సభ్యులుగా పల్లెర్ల అంజయ్య, దయ్యాల నరసింహ,ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండా అశోక్, కొండమడుగు నాగమణి,కమిటీ సభ్యులుగా సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, మధ్యపురం బాల్ నరసింహ, కళ్లెం లక్ష్మీనరసయ్య, బొల్లెపల్లి లీలా ఎన్నికైనారు.

# మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని శనివారము సిఐటియు రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షులు బిక్షం, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎండి.సలీం, అధ్యక్షులుగా కలకొండ బాబు, ఉపాధ్యక్షులు శాపాక స్వామి, సిరిపంగి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి కొండమడుగు ఉపేందర్, కోశాధికారి కలకొండ లింగస్వామి, సహాయ కార్యదర్శి కే.శేఖర్, మహంకాళి శారద, కందాల శేఖర్, సుక్క హంసమ్మ, డిబ్బ బలరాం, మహిళ కన్వీనర్లు జయమ్మ, అరుణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రతీ రైతు పశువులకు

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

## మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్



మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,కార్యక్రమంలో భాగంగా సుమారు 250 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మెన్ గన్న మాధవరెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ గోపాలమిత్రలు గోవిందు, కృష్ణ, నరేష్,శేఖర్ సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# 29న ఛలో నల్లగొండ

## మండల అధ్యక్షులు కొడుదుటి లక్ష్మణ్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 29న నల్లగొండలో జరిగే మాదిగ ధర్మ యుద్ధ మహాసభనువిజయవంతం చేయాలని, ఎమ్మార్పీఎస్. చింతపల్లి మండల అధ్యక్షుడు కొడుదుటి లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో మాట్లాడుతూ ఆగష్టు 2 తేదీన నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగ, మాదిగ ఉపకులాల, వర్గీకరణను అమలు చేస్తానని, హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాదిగలకు మోసం చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్య ధోరణికి, మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమానికి, మహాజన నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, హాజరవుతున్న సభకు, ఎమ్మార్పీఎస్ శ్రేణులు, అనుబంధ సంఘాలు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణయ్య మాదిగ, బావండ్లపల్లి చెన్నయ్య మాదిగ, మాసన పెద్దయ్య మాదిగ, ఆరెకంటి యాదగిరి మాదిగ, కుర్మేటి. వెంకటరమణ, ఎర్ర కిరణ్ మాదిగ, నల్ల కాశయ్య మాదిగ, కోడిదుటి జంగయ్య మాదిగ, కొడిదుటి శంకర్ మాదిగ, ముస్కు శ్రీను మాదిగా, శ్రీను మాదిగా, ఊరే భాస్కర్ మాదిగ, దామెర రామకృష్ణ మాదిగ, నల్ల ముత్తయ్య మాదిగ పాల్గొన్నారు.

# అక్రమంగా కళేబరాలకు తరలిస్తున్న గోవుల వాహనం పట్టివేత





మునగాల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాడ్వాయి స్టేజ్ సమీపాన 65వ నెంబర్ జాతీయ రహదారి పై అక్రమంగా కళేబరాలకు తరలిస్తున్న గోవుల వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీలు చేస్తుండగా టీఎస్ 29 టీబీ 3427 నెంబర్ గల అశోక లేలాండ్ వాహనాన్ని ఆపడంతో డ్రైవర్ వాహనాన్ని వదిలి పారిపోయాడని ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 13 గోవులు ఉన్నాయన్నారు. ఈ గోవులను అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా కోదాడ నుండి హైదరాబాదుకు కళేబరాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి గోవులను గోశాలకు తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి





చివ్వెంల, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్ తగిలి యువరైతు మృతి చెందిన సంఘటన చివ్వెంల మండల పరిధిలోని మున్న నాయక్ తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మున్నా నాయక్ తండాకు చెందిన బానోతు సైదా (29) శనివారం మధ్యాహ్నం పొలానికి నీళ్లు పెట్టడం కోసం వెళ్లి, మోటర్ స్విచ్ ఆన్ చేస్తుండగా ఒకసారిగా విద్యుత్ షాక్ గురై కింద పడ్డాడు. స్థానిక రైతులు గమనించి, అతన్ని హుటాహుటిన ఆటోలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపు మార్గమధ్యలో మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భార్య బానోతు లక్ష్మీపార్వతి ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేశారు.

# భారతి కళాశాలలో జాబు మేళ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : శనివారం భారతి జూనియర్, డిగ్రీ కళాశాలలో " జాబ్ మేళా"లో ప్రముఖ మొబైల్ మల్టీనేషనల్ కంపనీ ఫాక్స్కాన్, పవన్ మోటార్స్ మారుతి సుజుకీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో భారతి కళాశాల (మాల్) చింతపల్లి మండల పరిధిలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ "జాబ్ మేళా"లో మాల్ పరిసర ప్రాంతాలలోని మాడ్గుల, మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి, యాచారం మండలాలలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన నాలుగు వందలకు పైగా నిరుద్యోగ యువత ఈ "జాబ్ మేళా"కు హాజరైనారు. భారతి కళాశాల ప్రిన్సిపాల్ సూదినమోని హన్మంతు యాదవ్ మాట్లాడుతూ ఈ "జాబ్ మేళా" నిర్వహించడం వలన గ్రామీణ నిరుద్యోగ యువతకు మంచి అవకాశం లభించింది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌గా పని చేస్తూ మరిన్ని ప్రమోషన్స్ పొందాలని, ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రముఖ ఆపిల్ కంపెనీకి చెందిన క్లస్టర్ మేనేజర్ మురళీధర్, హెచ్.ఆర్ మహేష్, పవన్ మోటార్స్ మేనేజర్ కృషికేశ్ రెడ్డి, సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ సాయి కుమార్ "జాబ్ మేళా"కు హాజరైనా నిరుద్యోగ యువతను ఇంటర్వ్యూ చేసి, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేసినారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయినా "డెబ్బై ఐదు" మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూదినమోని హన్మంతు, వైస్ ప్రిన్సిపాల్ కదారి ఆంజనేయులు, ధనలక్ష్మి, కళాశాల అధ్యాపకులు గిరిప్రసాద్, నరసింహా, వెంకటేష్, సాయి భవాని, లక్ష్మయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనకు మద్దతుగా సభను విజయవంతం చేయండి

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమయ్య



నాగారం, మేజర్‌న్యూస్ : మూసీ నది ప్రక్షాళన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ నిర్వహించే చలో మా నాయకుంట బహిరంగ సభను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యలమకంటి సోమయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డగూడూరు మండలం మానాయి కుంట గ్రామంలో నిర్వహించే బహిరంగ రైతుల ఆత్మీయ సమ్మేళన సభకు మూసీ నది పరివాహక ప్రాంత రైతులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. మూసీ నది ప్రక్షాళన చేసి మూసీ నది పరివాహక ప్రాంత రైతాంగాన్ని కాపాడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

## టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా

# ఎంపీ చామల ఎన్నిక పట్ల హర్షం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా నియామకం కావడం పట్ల, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పత్రిక ప్రకటనలో ఆయన అన్నారు. రాష్ట్రంలో అత్యధిక మంది చేనేత కార్మికుల కుటుంబాలు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జీవనం సాగిస్తున్నారని. స్థానిక పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా నియామకం కావడంతో చేనేత కార్మికులకు సమస్యలు నేరుగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే సువర్ణ అవకాశం ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఆయన అన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అనేక ప్రయోజనాలు జరిగే అవకాశం ఉన్నదనీ, చేనేత వస్త్రాలపై ఉన్న జీఎస్టీని రద్దు చేయించే అవకాశం లభించిందని, త్వరలో రామన్నపేట మండలానికి చెందిన చేనేత కార్మికులతో ఎంపీని కలిసి క్షేత్రస్థాయిలో చేనేత కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు, తాటి పాముల శేఖర్ గౌడ్ తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డికి కేంద్ర టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ సంప్ర దింపుల కమిటీ సభ్యుడిగా నియామకం కావడానికి సహకరించిన, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర టెక్స్ టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ కు తాటిపాముల శేఖర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాభిప్రాయ సేకరణను అవమానించడం సరికాదు

## పర్యావరణ పరిరక్షణ వేదిక



రామన్నపేట, మేజర్‌న్యూస్ : అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో గత నెల రోజులుగా దశలవారీగా పోరాటాలు చేసి ప్రజాభిప్రాయ సేకరణను ముక్తకంఠంగా వ్యతిరేకించిన 23న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో బిర్యానీ పొట్లాలు తిని పరిశ్రమకు అనుకూలంగా చెప్పారని, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని ప్రజాభిప్రాయాన్ని అగౌరవపరచడమని పోరాడుతున్న నాయకుల ఐక్యతను దెబ్బతీయటమేనని పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండి రెహమాన్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి నగరికంటి మొగులయ్య, బిజెపి మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, టిడిపి,ఎండి ఫజల్, డి.ఎస్.పి, నకరకంటి నరేందర్, నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక జేపీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు, ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న వారంతా రామన్నపేట మండలం వారిని ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దని ఐక్యతను దెబ్బతీయొద్దని వాపోయారు కంపెనీ పోరాటం ఆగదని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, ఎండి జమీర్ఖాన్, కొమ్ము శేఖర్, గుర్కు శివ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం రామన్నపేట మండల అఖిలపక్ష నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె. జెండగే కలిసి మాట్లాడారు. రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబుజ సిమెంట్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడారు , ప్రజల అభిప్రాయాల మేరకే తమ నిర్ణయం ఉండాలని, ఎమ్మెల్యే వేముల వీరేశం విన్నవించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు జెల్లెల పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎండి రెహన్, జినుకల ప్రభాకర్,ఎండి అక్రమ్, ఎండి జమీర్ఖాన్,సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్, బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, టిడిపి నాయకులు, ఎండి ఫజల్, నాయకులు,పిట్టా రాంరెడ్డి, సుక్క శ్రవన్ కూమార్, కందుల హనుమంతు, బోయిన ఆనంద్, వెంకటేశం, గుర్కు శివ పాల్గొన్నారు.

## సియస్సి కేంద్రం ద్వారా

# టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల చెక్కు అందజేత



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండలం కేంద్రంకు చెందిన లింగం వీరమ్మ, మీసాల ముత్తయ్య. మండల కేంద్రంలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. ఇటీవల ఇరువురు అనారోగ్యంతో మృతి చెందడంతో, ఈ రోజు అగ్రికల్చర్ అధికారి త్రివేణి చేతుల మీదుగా ఇరువురి బాధిత కుటుంబాలకు 2 లక్షల చొప్పున చెక్ అందజేయడం జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాటా ఏఐఏ పోలిశెట్టి సైదులు, కామన్ సర్వీస్ సెంటర్ సూర్యాపేట జిల్లా మేనేజర్ చీమ చరణ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు కామన్ సర్వీస్ సెంటర్స్ ద్వారా టాటా ఏఐఏ లో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు అందుబాటులో ఉన్నందున ప్రజలు వినియోగించుకోవాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో సియస్సి కేంద్రం నిర్వాహకులు కూరపాటి యుగంధర్, మొదెల రవి, నాగమ్మ, సుజాత, ఆది లక్ష్మి, అంజయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

సూర్య



# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మా గ్రామాన్ని చల్లగా చూడు తల్లి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని పల్లె పహాడ్ గ్రామాన్ని చల్లగా చూడు తల్లి అని గ్రామస్తులు శనివారం శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని గ్రామం నుండి దేవాలయం వరకు భక్తులు గ్రామస్తులు కలిసి ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. అనంతరం గ్రామస్తులు పుణ్యావచనం, అగ్నిప్రవేశం, ఎల్లమ్మ హోమమును నిర్వహించారు. ఈ సందర్భంగా జలాధివాసం, దాన్యాదివాసాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు పెద్ది శశిధర్ శర్మ, త్రిదండపాణి సింహాద్రి ,కిషోర్, హరిదాసు, పాంగల బాలకృష్ణ ,మాజీ ఉపసర్పంచ్ గౌరీనాథ్,గురు శ్రీశైలం, రాళ్ల బండి సుగ్రీవ చారి, జాగిల్లపురం సతీష్, గుంటి శ్రీశైలం, జూపల్లి కనకరాజు, దేశపాండ్య బాలయ్య, అల్వాల నరసింహులు, అల్వాల వెంకటేష్, పాంగల బాలస్వామి, మంత్రి రామచంద్రం, ఫతేపురం మహేందర్, గుంటి కృష్ణ, దాసరి గురువయ్య, జూపల్లి పాండు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట కొండపైన శనివారం వికారాబాద్ కు చెందిన నటరాజ నృత్య అకాడమీ వారిచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అత్యంత ఆకట్టుకుంది. స్వామి వారి చరిత్రను ఆధ్యాత్మిక వైభవాన్ని తెలియజేస్తూ నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమం భక్తులను అలరించింది. స్వామివారి ఆవిర్భావం స్వామి వారి యొక్క గొప్పతనం యాదగిరి గుట్ట చరిత్ర మహాత్యాన్ని తెలియజేసేలా నృత్య ప్రదర్శన అత్యంత భక్తి భావాన్ని పెంపొందించేలా కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున ఈ నృత్య ప్రదర్శనను తిలకించి హర్షద్వానాలు తెలియజేశారు. వికారాబాద్‌కు చెందిన నటరాజ నృత్య అకాడమీకి చెందిన కళాకారులు ఈ నృత్య ప్రదర్శనను ఎంతో హృద్యంగా, ఆకర్షణీయంగా, కళాత్మ కంగా ప్రదర్శించారు. నృత్య ప్రదర్శన అనంతరం వారిని దేవస్థానం అధికారులు అభినందించి ప్రశంస పత్రాన్ని, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# మంత్రిని కలిసిన ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇరు రాష్ట్రాల తాజా రాజకీయ పరిస్థితులతో పాటు.. రెండు రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల తీరుతెన్నుల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆర్ఆర్ఆర్, మూసీ శుద్ధీకరణ గురించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. వాసంశెట్టి సుభాష్‌కు వివరించగా ఆంధ్రప్రదేశ్ తో అనుసంధానించే ఎన్.హెచ్-65 విషయంలో మీరు చూపిన చొరవ వల్ల ఆంధ్రా తెలంగాణ మధ్య రవాణా పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ఈ సందర్భంగా వాసంశెట్టి సుభాష్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ సాధించవచ్చు



హాలియా, మేజర్‌న్యూస్ : మొక్కల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత సాధించవచ్చు అని హాలియా ఎస్.ఐ.సతీష్ రెడ్డి పేర్కొన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని టైం స్కూల్ వారు నిర్వహించిన హరిత హారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.విద్యార్థిని, విద్యార్థులు పర్యావరణ సంరక్షణ, మొక్కలు పెంపకం పై ర్యాలీ నిర్వహించి అవగాహనా సదస్సు ను ఏర్పాటు చేయటం జరిగింది. కార్యక్రమంను ఉద్దేశించి ఎస్.ఐ.సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణలో బాగస్వామ్యులు కావాలి అని సూచించారు. మీరు నాటిన ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఎంతో మేలు చేస్తుంది అని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటి రెడ్డి, డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభంతో కలసి ప్రజా చైతన్య యాత్రలో పాల్గోన్న చందుపట్ల చందు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న మూసీ పునరుజ్జీవనానికి మద్దతు తెలుపుతు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డితో కలసి కాంగ్రేస్ నాయకులు చందు పాల్గోన్నారు.

# చింతపల్లి ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేత



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో తక్షణమే క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోకి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ యువత క్రీడా మైదానం లేక చెడు మార్గంలోకి వెళ్ళి గంజాయి, ఇతరత్రా చెడు అలవాట్లకు బానిసలయ్యే ప్రమాదం ఉందని, మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేసే దిశగా సర్వే నిర్వహించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎం సి సి. క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆగాపే మినిస్ట్రీస్ వారి సువార్త స్వస్థత సభలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని ఆగాపే బాప్టిస్ట్ చర్చ్ మాల్ సెంటర్ నందు గుట్ట కింద ఆగాపే మినిస్ట్రీ వారి సువార్త స్వస్థత సభలు మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 31 నవంబర్ 1, 2 తేదీలలో గురు శుక్ర శనివారాలు ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్య ప్రసంగికులు రేవా డాక్టర్ డి .బెంజిమెన్ హైదరాబాద్ వారు క్రీస్తు బోధనలు ప్రజలకు వినిపిస్తారు.

# స్వర్ణగిరిలో వేంకటేశ్వర స్వామి వారికి ‘వసంతోత్సవం’



భువనగిరి, మేజర్‌న్యూస్ ః శ్రీ అష్టలక్ష్మి మంటపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పసుపు,సుగంధ భరిత ద్రవ్యాలతో ‘వసంతోత్స వం’ను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను విశేషంగా నిర్వహించారు.భక్తులు స్వామి వారి ఆశీర్వాదంలు గైకొనినారు.

# సామాజిక చైతన్య వేదికలు గ్రంధాలయాలు

## మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రంథాలయాలు సామాజిక చైతన్య వేదికలని వాటిని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా వంగవీటి రామారావు నియామకమైన సందర్భంగా శనివారం కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామారావు ఎంతో కాలంగా నిబద్ధతతో పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీ బలోపేతానికి విశిష్ట సేవలందించారని వారి సేవలకు తగిన గుర్తింపుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి రావడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అందరి సహకారంతో గ్రంథాలయాలను అభివృద్ధి చేసి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికితన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, పైడిమర్రి సత్యబాబు, బొల్లు రాంబాబు, రఘువర ప్రసాద్, గడ్డ నరసయ్య, విద్యాసాగర్, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ శ్రీనివాస రావుతో కలిసి ఎంపీడీవో సునీత, మండల వ్యవసాయ అధికారి మురళి బాబులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రైతులు ఆరబెట్టిన, తేమ శాతం కలిగిన, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : దళారులను నమ్మకుండా పండిన పంటలను నేరుగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వరి పంటను తరలించి ప్రభుత్వం ప్రకటించిన ధరలను రైతులు విక్రయించుకోవాని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని మాదాపురం, వెంకటాపురం, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్, గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాలను ఆమె ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించి అధిక లాభాలను పొందాలని అన్నారు. మధ్య దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ప్రభుత్వం ప్రకటించిన ధరలకు విక్రయించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మదర్ గౌడ్, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు ధనావత్ మోహన్ బాబు నాయక్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు యాదవ్ ,ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, నాయకులు ఎరుకలి వెంకటేష్ గౌడ్, రాజారాం, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధీరావత్ పట్టు నాయక్, తహసిల్దార్ గుగులోతు దేశ్య నాయక్, ఏపీఎం యాదగిరి, సీసీలు బాల్ నరసింహ, పరశురాం, రైతులు వివిధ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**మోతే :** మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని



ప్రారంభించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు మేధరమట్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్‌లు గుడిపూడి వెంకటేశ్వర రావు, సీత శ్రీనివాస్ యాదవ్, అంకిరెడ్డి పద్మ శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ లు ఏలూరి తిరుపమ్మ బాబు, నాయిని దుర్గ సతీష్, దున్నపోతుల రవి, గ్రామ నాయకులు అలకుంట ముత్తయ్య, రవిల్లా నాగేశ్వరావు, పోటు ముఖర్జీ, బట్టెం సైదులు, రెడ్డిమాళ్ళ రాజు, పాడిశాల బాబు, దున్నపోతుల కార్తీక్, దున్నపోతుల వెంకన్న గ్రామ కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మహిళ సమైక్య కార్యాలయం ముందు నిరసన తెలిపిన సంఘబంధ సభ్యులు

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మహిళా సమైక్య కార్యాలయం ముందు సంఘ బంధం సభ్యులు నిరసన తెలిపారు. వెంపటి ఐకెపి సెంటర్ వరి కొనుగోలు కేంద్రానికి 4 లక్షల14 వేల రూపాయలు మంజూరయ్యాయని ఆ నగదు వెంపటి గ్రామ వి బి కే దుబ్బాక విజయలక్ష్మి వాడుకున్నారని ఆరోపించారు. 2020-21 లో ఖరీఫ్ రబీ వడ్లు సేకరించి జులై 5 2022 కమిషన్ బాపతు డబ్బులు వచ్చాయని సంఘ బంధం లో సభ్యులమైన తమకు ఇంకా రూపాయలు 2 లక్షల 14 వేలు ఇంకా ఇవ్వడం లేదని సంఘ బంధం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంపటి సంఘ బంధం సభ్యులు అందరూ పాల్గొన్నారు.



# నిబంధనలకు పాతర, యదేచ్ఛగా మతాబుల వ్యాపారం





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : వీధుల్లో, నివాసాల మధ్య బాణసంచా విక్రయించ రాదని గ్రామ, పట్టణ శివారుల్లోని ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి అనే నిభందనలు ఉన్నా అన్నిటిని తుంగలో తొక్కి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు వ్యాపారులు. స్టాల్స్ వద్ద అగ్నిమాపక వాహనా న్ని, ప్రతి స్టాల్ దగ్గర 200 లీటర్ల సామర్థ్యమున్న రెండు డ్రమ్ముల్లో నీటిని ఏర్పాటు చేసుకోవాలనీ, ఒక్కో దుకాణం దగ్గర రెండు ఇసుక నింపిన బకెట్లు ఉంచుకోవా లనీ, దుకాణానికి దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలి. 13 ఏళ్లలోపు పిల్లలకు బాణసంచా విక్రయించరాదని నిబంధనలన్నీ పాటిస్తూ టపాసుల విక్రయానికి లైసెన్స్ పొందేందుకు రూ.500 చలానాతో ఫైర్ అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉన్నప్పటికీ అనది కారికంగా, గోడౌన్‌లలో లక్షల రూపాయల మందుగుండు సామగ్రి జనావాసాల్లో ఉంచుతూ అన్ని దుకాణాల మధ్యలో వ్యాపారాలు నడుపుతూ ఉన్న క్రమము లో గత జూన్ నెలలో మతాబులు పేల్చే క్రమం లో జరిగిన ఘటనలో జూన్ 6న విషయం పెద్దది కాకుండా వేల రూపాయలు చేతులు మారినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మండల స్థాయి వారికి 50 వెలతో పాటు ఇతరులకు 30, 20 వేలు ఇచ్చి ఆ వ్యాపారుడు మేనేజ్ చేసుకున్నట్లు గా వార్తలు గుప్పుమన్నాయి. అధికారులు ఎన్ని ఆక్షలు పెట్టినా దందా మాత్రం యదేచ్ఛగా కొనసాగుతోందని ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి కాకుండా ,పండగలప్పుడు పర్యవేక్షణ కాకుండా నిఘాతో అక్రమ వ్యాపారాలు కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజపేటకు కాళేశ్వరం జలాలు అందించాలి

### - 15వ ప్యాకేజీ కాలువను పరిశీలించినరాజాపేట బీఆర్ఎస్ నాయకులు

### - ఎండిన చెరువులు, అడుగంటిన భూగర్భ జలాలు



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండలంలో గతేడాది భూమికి రంగేసినట్లు పొలాలు. అంతట జల సవ్వడులు..నిండుకుండలా చెరువులు. కానీ సీన్ రివర్స్ అయింది ఏడాది తిరగకముందే రాజాపేట మండలంలోని భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. చుక్క నీరు లేని చెరువులు, సాగు జలాల కోసం ఎదురుచూస్తున్న రైతులు. సాగు జలాలు రాజపేట మండలనికి తీసుకువచ్చే ఉద్దేశంతో కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మల్లన్న సాగర్ జలాశయం నుంచి 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలానికి సాగు, నీరు అందించి.మండలంలోని చెరువులను నింపాలని శుక్రవారం బీఆర్ఎస్ రాజాపేట మండలం కమిటీ ఆధ్వర్యంలోసిద్దిపేట జిల్లా జగదేవపూర్ వద్ద కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ మాట్లాడుతూ అపర భగీరథుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజపేట మండలానికి సాగు జలాలు అందించే ఉద్దేశంతో కాలేశ్వరం 15వ ప్యాకేజీ ద్వారా 12 కోట్ల నిధులు మంజూరు చేశారని అట్టి నిధులతో కాలువను ప్రారంభించి కొంతమేర కాలువ పనులు కొనసాగాయి.ఇటీవలే రాజపేట కాంగ్రెస్ నాయకులు కాలువను సందర్శించి.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సొంత నిధులతో పనులు ప్రారంభిస్తామని చెప్పి పక్షం రోజులు గడుస్తున్నప్పటికీ తట్టెడు మట్టి తీసిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు.ఇచ్చిన మాట ప్రకారం రాజాపేట మండలనికి సాగు జలాలు అందించి గొలుసు కట్టు చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ గోపాల్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్లా ఉపేందర్,నాయకులు గుంటి కృష్ణ, రామిండ్ల నరేందర్, ఎడ్ల నరేష్ రెడ్డి, ధర్మేందర్ సింగ్, కిషన్,నర్సిరెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్,బెడిదే వీరేశం, మేక వెంకటేశ్వర్ రెడ్డి, గోపగాని యాదగిరి,బొంగోని ఉప్పలయ్య,సామల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### డిఎస్పి జి.రవి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మానవ శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రదానమైనవని,వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని,కంటి వైద్య శిబిరాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట డిఎస్పీ గొల్ల రవి అన్నారు. పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామంలో ఐతబోయిన సావిత్రమ్మ, లింగయ్యల జ్ఞాపకార్థం, గణేష్ యూత్ క్లబ్ వారిచే, లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు ముగింపు పలకాలని,రాజకీయాలు కేవలం ఎన్నికలకు మాత్రమే పరిమితం చేయాలని ,మిగతా సమయంలో గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని డిఎస్పీ అన్నారు....గ్రామాలు విద్య ,వైద్య పరంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు..గ్రామాల్లో యువజన సంఘాలు స్వచ్ఛంద కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు గౌడ్,తెలంగాణ వెటర్నరీ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కలంచెర్ల సౌడయ్య యాదవ్,లయన్స్ కంటి ఆసుపత్రి కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,మండల వైద్యాధికారి స్రవంతి,యగ్గడి మురళి,తీగల ఉపేందర్ రావు,రామినేని అప్పయ్య,యగ్గడి మధు, కేకే.నకరేకంటి వెంకన్న, సతీష్,శేఖర్,రమేష్,వెంకన్న,పురుషోత్తం సత్యనారాయణ,శ్రీను పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీవాసుల ఆర్థిక సహాయం అందచేత

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మోత్కూర్ గ్రామానికి చెందిన వారాల వెంకన్న కుటుంబానికి సాయి నగర్ కాలనీ వాసులు ఆర్థిక సహాయంగా 17 వేల రూపాయలను శనివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బొడిగే విజయ శ్రీహరి,బండారు వేణు, బండారు నవీన్, పల్లపు సమ్మయ్య, బండారు అంజయ్య, దామరోజు సోమలింగచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే స్ఫూర్తితో ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటా

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ అన్నారు. శనివారం మండలంలోని రావిగూడెం గ్రామపంచాయతీ (వడ్డెరగూడెం)కి చెందిన రాపోలు యాదయ్య అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పార్థివ దేహానికి పూల మాలలు నివాళులర్పించారు.అనంతరం తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ డైరెక్టర్ వట్టికొట్టి వెంకటేష్, రావిగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉడుత శ్రవణ్ కుమార్, తీగల స్వామి, వరికుప్పల వెంకన్న,ఉడుత శ్రీశైలం, సంపంగి చిరంజీవి, సంపంగి యాదయ్య, రాపోలు పల్లయ్య, రాపోల్ వెంకన్న,రావి గూడెం యూత్ కాంగ్రెస్ సైన్యం మరియు గ్రామ పెద్దలు కలిసి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించారు.

# అధిక ధరలను వెంటనే తగ్గించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



మోతే, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు మోతే తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 2024 ఎన్నికలలో అచ్చుద్దిన్ పేరుతో దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫైల్యం చెందిందని విమర్శించారు.పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను మాత్రం పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్ట పెడుతున్నారని విమర్శించారు. బిజెపి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కార్పొరేట్ శక్తులు ప్రజల సంపదను లూటీ చేస్తున్నారనిఅన్నారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర నిత్యవసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ధరలు పెంచేందుకు బడాబాబులు బ్లాక్ మార్కెట్ల లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. కేరళ సిపిఎం ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు అందిస్తుందని దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనికోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్. ఐ. నిర్మల, పద్మజలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, కక్కిరేణిసత్యనారాయణ,గుంటగాని యేసు,నాగం మల్లయ్య, శ్రీనివాస్,చర్లపల్లి మల్లయ్య,బానోత్ లచ్చిరాం, స్వరాజ్యం,అండం వెంకటమ్మ, రమేష్, ఉపేందర్, బానోతు వెంకన్న పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ కుటుంబానికి అండగా ఉంటా

## – మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి పోలీస్ కుటుంబానికి అండగా ఉంటానని నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ అన్నెపర్తి 12 వ బెటాలియన్‌లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓనీ రద్దు చేయాలని కోరుతూ బెటాలియన్ పోలీసులు చేసిన నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ తరుపున సంఘీభావం తెలిపినందుకు వెళ్ళినారు. అక్కడికి వెళ్లిన సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నల్గొండ పోలీసులు అరెస్టు చేసి మునుగోడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కుటుంబాలకు వ్యతిరేకంగా జిఓని తీసుకువచ్చి వాళ్లను రోడ్ మీదకు తీసుకురావడం చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు రక్షణ ఇచ్చే పోలీస్ కుటుంబాలకు ఈరోజు రక్షణ లేదంటే సామాన్య మానవుడికి ఎక్కడ రక్షణ ఉంటుందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకసారి పునరాలోచన చేసి పోలీస్ కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున వారికి అండగా ఉండి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,ఉద్యమం నాయకులు చెరుకు సుధాకర్,మారగోని అంజయ్య,మేకల శ్రీనివాస్ రెడ్డి ఎడవెల్లి సురేష్ కుమార్, దోటి కరుణాకర్, ఐతగోని విజయ్ కుమార్,బోయపర్తి సురేందర్, సింగం సైదులు,గజ్జెల బాలరాజు, నందిపాటీ వెంకన్న తది తరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన వే బీమనపల్లి గ్రామానికి చెందిన జీడి కృష్ణయ్య కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకులు వనమాల మహేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి 3000 రూపాయలు అందజేసి అతని దయ హృదయాన్ని చాటుకున్నారు. వారితోపాటు గొడ్డటి యాదయ్యా సత్తయ్య 5000.రూ.లు దశ దిన కర్మకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి ముత్యాలు, జిల్లా రాజు, నడిమింటి పర్వతాలు, యాదయ్య, సైదులు, సురేషు శ్రీకాంత్ రామచంద్రం సైదయ్య కాసారపు ఏసు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 10, 11న వైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నవంబరు 10,11 తేదీలలో వలిగొండ మండల కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉపాధి, ఉద్యోగపై వైఫల్యాల గురుంచి మహాసభలలో చర్చించి భవిష్యత్తు యువజన పోరాటాలకు శ్రీకారం చుట్టడానికి దానికోసం దోహదపడతాయని కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ భృతి రూ.



4016/–లు ఇస్తామని నిరుద్యోగ యువతను మోసం చేశాయని విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిరుద్యోగాన్ని తగ్గించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని ఎన్నికల మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే బిజెపి, కాంగ్రెస్‌లకు పడుతుందని, నాగటి ఉపేందర్, మెట్టు శ్రవణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు శానగొండ రాము, మండల నాయకులు మునుకుంట్ల లెనిన్, కూరెళ్ళ వినయ్ చారి, గుండాల సుందర్, మేడి గణేష్, గట్టు జ్యోతిబసు, కూనూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ది కోదాడ మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆఫీస్ నందు శనివారం ఆ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మినీ లారీ ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ నయీమ్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా నర్రా శేషు, సహాయ కార్యదర్శులుగా షేక్ హన్ను, షేక్ రఫీ, కోశాధికారిగా షేక్ షఫీ, కార్యవర్గ సభ్యులుగా షేక్ పాషా, రాజాలు, శ్యాంరెడ్డి, నసీర్, ఖాదర్ జానీ, అఖిల్, గౌరవ సలహాదారుగా షేక్ ఖాజామొయినుద్దీన్, వెంకటరత్నం, గౌరవ అధ్యక్షుడుగా షేక్ ఖాజా మొయినుద్దీన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం చట్టరిత్యా నేరం కనుక వాటికి దూరంగా ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం అనుకోకుండా జరిగితే తప్పకుండా పోలీసులకు సమాచారం అందించాల్సిన బాధ్యత మనందరికి ఉందని సూచించారు.

# ఇందిరమ్మ కమిటీల్లో అందరికి అవకాశం కల్పించాలి

## పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం వేసే ఇందిరమ్మ కమిటీలలో అందరికీ అవకాశం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఈరోజు నల్గొండ మండలం దొనకల్లు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం మంగ దొడ్ల యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీలలో ఒకే పార్టీ వారి కాకుండా అన్ని పార్టీల వారికి అన్ని కులాల వారికి ప్రాధాన్యత కల్పించి కమిటీలలో నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు ధరణి సమస్యలు భూముల సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని కోరారు. మండలంలో అనేక గ్రామాలలో రోడ్లు దెబ్బతిని నడవడానికి వీలు లేని పరిస్థితులలో ఉన్నాయని రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దొనకల్లు గ్రామంలో వ్యవసాయ రైతులకు పోయే దారి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ దారిని వెంటనే చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నలపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు మంగధుల యాదయ్య నాయకులు మంగాదుర్ల కృష్ణయ్య వెంకన్న కొత్తపల్లి కృష్ణయ్య నాగరాజు సాంబయ్య బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాతా, నానమ్మలకు మ్యూజికల్ చైర్ ఆట 'జీనియస్' పాఠశాలలో




భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని జీనియస్ పాఠశాలలో ఘనంగా 'పేరెంట్స్ డే'వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డా॥బొజ్జ పూర్యనారాయణరెడ్డి మాటలాడుతు నేడు విద్యార్ధులు సెల్‌ఫోన్స్‌కు, టీవిలకు దగ్గరై తల్లిదండ్రులకు, తాతా, నానమ్మకు సంబందించిన ప్రేమాను రాగాలు చాలా వరకు తగ్గిన విషయంను విద్యార్దులకు తెలియజేయాలన్న మంచి మనస్సుతో పేరెంట్స్ డే వేడుకలను నిర్వహించడం అని తెల్పారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు,ఫ్యాషన్ షోలు తాతా,నానమ్మలను అలరించారు. అనంతరం తాతా, నానమ్మలకు మ్యూజికల్ చైర్ ఆటను ఆడించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యంను అభినందించారు. గెలిచిన వారికి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమములో చైర్మన్ పడాల శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ బి.స్వర్ణలత,ఏవో జి.రవి,అకాడమిక్ ఇంచార్జ్ జెయేష్ తదితరులు పాల్గోన్నారు.

# నూతన సంక్షేమ హస్టళ్లను ఏర్పాటు చేయాలి

## – పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : నూతన సంక్షేమ హస్టళ్ళను ఏర్పాటు చేయాలని కోరుతు బీసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆద్వర్యంలో జిల్లా డిడికి వినతి పత్రంను ఇచ్చారు. అనంతరం మాటలాడుతు యాదాద్రి జిల్లా కేంద్రంతో పాటు, జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ హస్టళ్ళను ఏర్పాటు చేయాలని,ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్ధులు హస్టళ్ళలో ఉండి చదువుకుంటారని తెల్పారు. విద్యార్ధులకు బస్ సౌకర్యంలేక చదువలను చదువు కోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా హస్టళ్ళను ఏర్పాటు చేసి విద్యార్ధులకు విద్యను అందించాలని కోరారు. జిల్లాలో నేడు ఇంటర్, డిగ్రీ, ఇంజనీ రింగ్, ఫార్మసీ, పాలిటెక్నిక్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే విద్యార్ధుల సంఖ్య పేరిగినదని తెల్పారు. అలాగే స్కూల్‌లో చదివే విద్యార్ధులకు చిన్న పిల్లల హస్టళ్ళను ఏర్పాటు చేయాలని కోరారు. రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు, మోత్కూర్, వలిగొండ, బొమ్మలరామారం, తదితర మండలాలలో అవసరమూరకు హస్టళ్ళను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో వేముల అనిల్,భూక్య సంతోష్ నాయక్, గుండబోయిన శంకర్ తదితరులు పాల్గోన్నారు.

# గడ్డిపల్లి గ్రామ వాసి నరసింహారావుకి డాక్టరేట్

స్థానిక గడ్డిపల్లి గ్రామంలోని గడ్డం విజయ్ కుమార్ – మమత ల కుమారుడు నరసింహారావు " ఎవాల్యుయేషన్ ఆఫ్ ఆంజియోటెన్సిన్ రిసెప్టార్ బ్లాకర్స్ విత్ గ్లియల్ గ్లుటమేట్ ట్రాన్స్పోర్టార్స్ ఫర్ సెరెబ్రల్ ఇష్కిమియా" అనే అంశం పై చేసిన పరిశోధనకు గానూ జె.యస్.యస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, మైసూరు, ఫార్మకాలజీ విభాగంలో డాక్టరేట్ ను ప్రధానం చేసింది. జె.యస్. యస్ కళాశాలలోని అసోసియేట్ ప్రొఫెసర్ డా. జస్టిన్ ఆంటోని ఆద్వ ర్యంలో రీసెర్చ్ స్కాలర్‌గా ఆయన తన పరిశోధనలు చేసారు. పక్షవాతం వచ్చిన తరువాత సకాలంలో అధిక రక్తపోటును నియంత్రించే మాత్రలు, ఆంటిబయోటిక్ మందులు కలిపి వాడడం వల్ల కేంద్ర నాడీ మండలం మరియు చాలక నాడీ వ్యవస్థ పనితీరు ప్రభావాలకు సంబంధించి నరసింహారావు వ్రాసిన ఆర్టికల్స్ అంతర్జాతీయ సైంటిఫిక్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పొందినందుకు నరసింహా రావుని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

## – నల్ల చంద్రస్వామి మాదిగ



ఆత్మకూర్(యం), మేజర్‌న్యూస్ : ఇటివల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకు వచ్చిన తరువాతనే ఉదోయగాలు భర్తీ చేయాలని యం.యస్.ఫీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో పాల్గోని మాటలాడుతు సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటిదిగా అని,కాని నేడు రిజర్వేషన్లను అమలు చేయకుండనే ఉద్యోగ నియామకాలను చేపట్టడడం ఇచ్చిన మాట నిలబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండ 11వేల టీచర్ల పోస్టులను భర్తి చేయడం,మాదిగల,యస్సీ ఉపకులాలకు ద్రోహం చేయడమేనని తెల్పారు. ఎస్సీ రిజర్వేషన్ కెటగిరిలోని మాలలకే టీచర్ పోస్టులలో 80శాతం మాలలకే చెందాయని తెల్పారు. మాలల ఒత్తిడికి రేవంత్ రెడ్డి వారికే దొచి పెట్టారని తెల్పారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి న్యాయం చేయాలని కోరారు. అందుకు ఈనెల 29వ తేదిన ఉదయం 11 గంటలకు ఉమ్మడి నల్లగొండ మాదిగల ధర్మయుద్ధ సదస్సును నల్లగొండలో నిర్వహిస్తున్నటు తెల్పారు. అందుకు మాదిగలు పెద్ద సంక్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో మండల నాయకులు మందుల లింగస్వామి మాదిగ,గట్టు రాములు మాదిగ,యంఎస్‌ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,మందుల విజయ్ మాదిగ,కానుకుంట్ల నవీన్ మాదిగ,వేముల బిక్షపతి మాదిగ,కదిరె సాయి వినయ్ మాదిగ పాల్గోన్నారు.

# వరిలో తెగులు సోకిన నమూనాల సేకరణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలోని లింగాల గ్రామంలో వివిధ రైతుల వరి పంట క్షేత్రంలో, వరిలో గోధుమ రంగు ఆకుమచ్చ తెగులు, పాము పొడ తెగులు, మాని పండు తెగులు సోకిన నమూనాలు రైతుల పొలాల నుండి ఎల్ ఆర్ ఆర్ ఎల్ –సౌత్ ఆసియా హబ్,వారు శనివారం సేకరించినట్లు కే.వి.కే గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తేలిపారు. ఎమర్జింగ్ డిసీజ్ (ఉద్భవిస్తున్న వ్యాధి) ప్రాజెక్టులో భాగంగా పిజెటిఏయు – ఎల్ ఆర్ ఎల్ – ఎల్‌సిఏఆర్ నెట్‌వర్క్ ప్లాన్ – రైతుల పొలాలలో వరిలో వ్యాధి సోకిన నమూనాలు సేకరణ. ఎల్‌ఆర్‌ఆర్‌ఎల్ –సౌత్ ఆసియా హబ్, ఎల్‌సిఆర్ ఎల్ ఎస్ ఏ టి క్యాంపస్, హైదరాబాద్‌తో సమన్వయంతో –తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో వ్యాధికారక సూక్ష్మజీవులు కారకాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకోవడానికి నమూనాలు సేకరించినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న వ్యాధికారిక సూక్ష్మజీవులను గుర్తించడం ద్వారా వ్యాధినిరోధక శక్తి గల కొత్త వంగడాలను రూపొందించడకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా మేరుగైన శిలీంద్ర నాశనులను కనుక్కోవడం ద్వారా సమగ్ర యజ మాన్య పద్ధతులు పాటించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. శ్రీధర్ ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త ఎ.ఆర్.ఎస్. కంప సాగర్, కే.వి.కే గడ్డపల్లి శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, డి ఆదర్శ్, ఎల్ ఆర్ ఆర్ ఎల్ –సౌత్ ఆసియా హబ్, రీసెర్చ్ ర్ ఇ. బాల రాజు, శుభం ప్రాజపతి, ఫామ్ అసిస్టెంట్ రాంరెడ్డి, రైతులు తావుర్య పాల్గొన్నారు.

# దళారుల చేతిలో పత్తి రైతుల దగా

## – మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు

## – నేటికీ ప్రారంభం గానీ పత్తి కొనుగోలు కేంద్రం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : భారత పత్తి సంస్థ (సీసీఐ) కొనుగోలు కేంద్రాలను ఇంకా జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ప్రారంభించకపోవడంతో దళారులకు కలిసొ స్తుంది. అదే అదునుగా పత్తి రైతుల వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తేనే రైతులకు ప్రయోజనం కలగనున్నది. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని మాదారం కలాన్ గ్రామంలో గల టిఆర్‌ఆర్ కాటన్ మిల్లుకు కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రతి పాదించినప్పటికీ ఇంకా ప్రారంభం కాలేదు. దీంతో రైతులు దళారులకు విక్రయించి నష్టపోతున్నారు. 8 నుంచి 12 శాతం తేమతో ఉన్న పత్తికి సిసిఐ క్వింటల్ కు రూ.7521 నుంచి రూ 7421 వరకు పంజ పొడవును బట్టి ధరను చెల్లిస్తుంది. గ్రామాల్లో దళారులు తేమ శాతం ఎక్కువ ఉందని చెప్పి రూ.6 వేల నుంచి రూ.6200 లకే కొంటు న్నారు. పత్తి విక్రయానికి రైతులకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో దళారులు చెప్పిందే ధర అన్న చందంగా మారింది. దీంతో గిట్టుబాటు ధర లభించడం లేదు. కొన్ని మిల్లుల్లో క్వింటల్ పత్తికి నాణ్యతను బట్టి రూ.6500 ల వరకు చెల్లిస్తున్నారు.

***తేమ శాతం 12కు లోబడి ఉంటే కొంటాం***

***చీనానాయక్, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి***

మాదారం కలన్‌లో ఉన్న టిఆర్‌ఆర్ కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తేమ శాతం 12 కు లోబడి ఉంటే వెంటనే కొనుగోలు చేస్తాం. కానీ వర్షాల కారణంగా తేమ శాతం 20కి పైగా వస్తుంది కాబట్టి కొనుగోలు చేస్తలేం.

# పట్టణ పేదరిక నిర్మూలన కోసం ఇందిరా మహిళా శక్తి పథకం

## మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్



కోదాడ, మేజర్‌న్యూస్ : పట్టణ పేదరిక నిర్మూలన కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక గ్రూపులను బలోపేతం చేసి స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని నయానగర్‌లో శ్రీరామ్ నగర్ ఎస్ ఎల్ ఎఫ్1 సమాఖ్యలోని సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వగృహ హెూం ఫుడ్స్ తయారీని ఆయన పరిశీలించి మాట్లాడారు. స్వయం ఉపాధి పొందే మహిళా సంఘాలకు శ్రీనిధి నుండి నాలుగు లక్షలు బ్యాంకు నుండి ఆరు లక్షలు రుణాలను సమకూర్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. వ్యక్తిగతంగా సంఘాల పరంగా ఉపాధి కల్పించేందుకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ కాసం రేణుక, సి ఓ సాయి కృష్ణ సిఎల్‌ఆర్పిలు అమరబోయిన రాణి, కాంపాటి విజయ రాణి కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, ఆర్పి మమత మెప్మా సిబ్బంది శ్రీరామ్ నగర్ ఎస్ ఎల్ ఎఫ్ 1 మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# రెచ్చిపోతున్న మట్టి మాఫియా

## - పట్టించుకోని మైనింగ్ అధికారులు

## - మామూళ్ల మత్తులో జోగుతున్న రెవెన్యూ అధికారులు





పీ.ఏ.పల్లి, మేజర్ న్యూస్ : పీ.ఏ.పల్లి మండలంలోని దుగ్యాల రెవిన్యూ గ్రామంలో జోరుగా మట్టి మాఫియా కొనసాగుతున్న జిల్లా మైనింగ్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాలలోకెళ్తే మల్లాపురం రహదారిలో దుగ్యాల రెవిన్యూ గ్రామ నందు ఉన్న భూమిలో దుగ్యాల గ్రామానికి చెందిన వ్యక్తి తన సొంత హిటాచి వాహనం మరియు సొంత టిప్పర్లతో స్థానిక అధికారులను గుప్పెట్లో పెట్టుకొని మట్టి మాఫియా జోరుగా కొనసాగిస్తున్న కూడా పట్టించుకునే నాధుడు లేడని దుగ్యాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉదయ సముద్రాన్ని పూర్తిస్థాయిలో నీటితో నింపాలి

## టిడిపి డిమాండ్



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఉదయ సముద్రాన్ని పూర్తి స్థాయిలో నీటితో నింపాలని తెలుగుదేశం పార్టీ నల్గొండ పట్టణ మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌లకు తెలుగుదేశం పక్షాన వారికి విజ్ఞప్తి నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు గత మూడు నాలుగు మాసాలుగా సుమారు 6 పర్యాయాలు గేట్ల ద్వారా నీటిని వదిలారు. ఇప్పటివరకు కూడా ఉదయసముద్రం పూర్తి స్థాయిలో నింపలేఖపోతున్నారు. కావున ఇట్టి పానగల్ రిజర్వార్ ను పూర్తిగా నింపాలని వారిద్దరికీ విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ ఉదయ సముద్రం పూర్తిస్థాయిలో నిండితే నల్గొండ జిల్లాకు పలు చెరువులు, సాగు, తగు నీరు సమృద్ధిగా లభిస్తుందని మేము భావిస్తున్నాము. నల్గొండ లో ఫ్లోరిన్ శాతం కూడా ఎక్కువగా ఉన్నదీ ఆ సమస్య కూడా తొలగిపోతుందని మేము భావిస్తున్నాము. మా విజ్ఞప్తి మన్నించి పూర్తి స్థాయిలో నిండేలా చూడాలని టిడిపి పక్షాన డిమాండ్ చేస్తు న్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులూ కూరెళ్ల విజయ్ కుమార్, షేక్ రసూల్, గోగుల నాగరాజు, భూతం వెంకటయ్య, తులం సత్తయ్య, అందేం తిరుపత య్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : ఎస్.జి.ఎఫ్ క్రీడలకు పూర్తి సహకారం అందిస్తామన్న కలెక్టర్ నారాయణరెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా నియమింపబడిన దగ్గుపాటి విమల నేడు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ నారాయణ రెడ్డి, దగ్గుబాటి విమలను అభినందించి మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా ఎస్.జి.ఎఫ్. క్రీడలకు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేస్తూ, జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, గురుకులాలు, ప్రైవేటు పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులందరూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని తద్వారా నల్గొండ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే క్రీడలలో మొదటి స్థానం సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అసోసియేషన్ కోశాధికారి బొమ్మపాల గిరిబాబు, ఎడవెల్లి జెడ్.పి.హెచ్.ఎస్. ఫిజికల్ డైరెక్టర్ నారాయణ కవిత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే భారతదేశం అభివృద్ధి

## - మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరధ



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా యువ మోర్చా భువనగిరి పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ ఆద్వర్యంలో స్దానిక బాబు జగ్జీవన్‌రావు చౌరస్తా వద్ద బిజెపి సభ్యత్వ నమోద్ కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా భువనగిరి మున్సిపల్ వూస్ చైర్మన్ మాయ దశరథ పాల్గొని మాటలాడుతు భారతదేశం కేవలం బిజెపితోనే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెల్పారు. భారతప్రదాని నరేంద్రమోడీ వైపు యువత చూస్తున్నారని అన్నారు. అందుకే బిజెపి సభ్యత్వం అత్యధికంగా చేసుకుంటున్నారని తెల్పారు. భువనగిరి కోటకు ఇటివలనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిధులను విడుదల చేసినదని తెల్పారు. భువనగిరి ఖిల్లా అబివృద్దిలో ప్రతి పైస బిజెపి కేంద్రంలోని ప్రభుత్వానిదేనని తెల్పారు. ఈ కార్యక్రమములొ జేనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, రత్నపురం బలరాం, బట్టు క్రాంతి, చందా మహేందర్ గుప్తా, పట్నం కపిల్,సాయి కిరణ్, నాగు వినోద్, కోటేష్ తదితరలు పాల్గోన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ బాగా చదువుకోవాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో





ఆయనకు చదువు అంటే ఇష్టం. చదువుకుంటే జీవితాలలో మార్పు వస్తుందన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం. చిన్నప్పటి నుంచె విద్యార్థులు బాగా చదివి ఒక ఉన్నత మైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుంటే, సమాజంలో మంచి పౌరులుగా తయారవు తారని ఆయన నమ్మకం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని ఆయన తపన. ఎందుకంటే తాను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇప్పుడు సమాజంలో ఒక ఉన్నత స్థానంలో ఉన్నాడు కాబట్టి చదువు విలువ ఆయనకు బాగా తెలుసు. ఆయన మరెవరో కాదు మన నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి. నిత్యం పరిపా లన వ్యవహారాలలో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లాకు వచ్చిన వెంటనే విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే తను ఎక్కడ పర్యటనకు వెళ్లినా తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులను, పాఠశాలలను తనిఖీ చేయడం ఆయన అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో గత నెల 24 న నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడలో ఉన్న ప్రభుత్వ పట్టణ రెసిడె న్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ చదువుకుంటున్న విద్యా ర్థులతో మాట్లాడారు. ఆరోజు ఆయన పాఠశాలను సందర్శించినప్పుడు పాఠశాలలో పెచ్చులూడిపోయి, రంగులు వెలిసిపోయి, వైర్లు వేలాడుతూ, కిటికీల పక్కనే ఉన్న ముళ్ల పొదలు, టాయిలెట్ నీరు బయట పారుతు, కిచెన్ సరిగా లేక, క్లాస్ రూమ్‌లలో సరైన బెంచీలు, వసతులు లేక, అలాగే విద్యార్థులకు యూనిఫామ్, చదువుకునేందుకు పుస్తకాలు, దుప్పట్లు లేని సమస్యలు దర్శనమిచ్చాయి. అంతేకాక భోజనం సైతం నాణ్యతగా లేక, మెనూ ప్రకారం భోజనం లేక విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలను నేరుగా ఆ రోజు విద్యార్థులే జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఇవన్నీ చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్ తక్షణమే పాఠశాల పరిస్థితులలో మార్పులు రావాలని, పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని, టాయిలెట్లు మరమ్మతులు చేయించడమే కాకుండా, వేలాడుతున్న వైర్లను సరిచేసి ట్యూబ్ లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేయించి, కలర్లు వేయించి విద్యార్థులకు సరిపడా భోజనం ఏర్పాటు చేయాలని, బట్టలు, పుస్తకాలు వెంటనే ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. వీటిని అమలు చేయకపోతే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు, పాఠశాల పనులను పర్యవేక్షించే బాధ్యతను తన సీసీకి అప్పగించారు. తాను ఇచ్చిన హామీ ఎంతవరకు అమలు అయ్యిందో తెలుసుకునేందుకు తిరిగి జిల్లా కలెక్టర్ శనివారం బోయవాడ పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. అయితే గత నెలకి, ఈ నెలకు పాఠశాల రూపు రేఖలు మారిపోయాయి. పాఠశాలలో అడుగుపెట్టినప్పటి నుండి అన్ని వైపులా మార్పు స్పష్టంగా కనిపించింది. మధ్యాహ్న భోజనం సమయంలో తనికి కి వెళ్లిన జిల్లా కలెక్టర్ విద్యార్థులతో భోజనం గురించి ఆరా తీయగా, గతంలో కంటే ఇప్పుడు భోజనం బాగా పెడుతున్నారు అన్న సమాధానం విద్యార్థుల నుంచి వచ్చింది. అంతే,కాక పాఠశాలలోని అన్ని తరగతి గదులు ,పై అంతస్తులోని హాలు మరమ్మతులు చేయించడమే కాకుండా, వైర్లు సరి చేయించి అన్ని గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు వేయించడం, రంగులు వేయించడం, అలాగే టాయిలెట్స్ మరమ్మతులు చేయించి వంటగది అన్ని శుభ్రంగా ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. తాము అడిగిన వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించి బాగా చదువుకునేందుకు అవకాశాలు కల్పించిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా పాఠశాలలో ఏవైనా మరమ్మతులు చేపట్టాల్సి ఉంటే చేయాలని, విద్యార్థులు చదువుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉండాలని ,అప్పుడే వారు బాగా చదువుకొంటారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కలెక్టర్ వెంట ఉన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేద మంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 23,64,238.